కలెక్టర్ వల్లూరి క్రాంతికి ఫిర్యాదు చేసిన సీపీఐ నాయకులు

గ్రామ కంఠం భూమిని కాపాడాలి

సంగారెడ్డి, అక్టోబర్ 22: గుమ్మడిదల లోని గ్రామకంఠం భూముల్లో అక్రమంగా లేఅవుట్లు వేసి కబ్జా చేసేందుకు యత్ని స్తున్నారని, ఆ భూములను కాపాడాలని మం గళవారం సీపీఐ కౌన్సిల్ సభ్యుడు ప్రకాశ్ రావు కలెక్టరేట్‌లో కలెక్టర్ క్రాంతికి ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ, హెచ్‌ఎండీఏ అనుమతి లేకుండా అక్రమ లేఅవుట్లు చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారన్నారు. గత నెలలో గుమ్మడిదల తహసీల్దార్‌కు సర్వే నంబర్ 453, 455లో ఉన్న గ్రామకంఠం భూమిని కాపాడాలని వినతిపత్రం ఇచ్చి నట్లు తెలిపారు. అయినా ఫలితం లేదని కలెక్టర్‌కు వివరించామన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాల్‌రెడ్డి, మహబూబ్ ఖాన్, కరుణాకర్‌రెడ్డి ఉన్నారు.

30లోపు ఎల్ఆర్ఎస్ పూర్తి చేసుకోవాలి

హత్నూర, అక్టోబర్ 22: ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల విచారణను ఈనెల 30లోపు పూర్తి చేసుకోవాలని హత్నూర ఎంపీడీవో శంకర్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ కోసం దర ఖాస్తు చేసుకున్న భూయజమానులు గ్రామ పంచాయతీల్లోని గ్రామ కార్యదర్శులను సంప్రదించి ఎల్ఆర్ఎస్ విచారణ చేయించుకొని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పూర్తి చేసు కోవాలన్నారు. మండలంలోని కాసాల గ్రామ పంచాయతీ పరిధిలో 780 ఎల్ఆర్ ఎస్ దరఖాస్తులకు 159 మంది దరఖాస్తు దారులు పరిశీలనకు ముందుకు రాలేదని వెంటనే భూయజమానులు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి 30లోపు విచారణ చేయించుకోవాలని సూచించారు.

ఉద్యమకారుడికి పరామర్శ

నారాయణఖేడ్, అక్టోబర్ 22: నారాయ ణఖేడ్ మండలం ర్యాకల్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఏక్‌నాథ్ తండ్రి గైని నర్సయ్య మంగళవారం మృతి చెందడంతో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా మాజీ సభ్యుడు రవీందర్‌నా యక్, నర్సయ్య పార్థివదేహానికి నివాళుల ర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

బీసీ కాలనీలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

బొల్లారం, అక్టోబర్ 22: మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు బీసీ కాలనీలో కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు మంగళవారం శానిటేషన్ డ్రైవ్ చేప ట్టారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బంది వార్డులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్డుపక్కల చెత్తా చెదారంతో పాటు పిచ్చి మొక్కలు తొలిగించారు. ఆ చెత్తను ట్రాక్ట ర్‌లో డంపు యార్డ్‌కి తరలించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం, అక్టోబర్ 22: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నా రు. డివిజన్‌లోని ఓల్డ్ ఆర్సీపురంలో జల మండలి అధికారులతో కలిసి బస్తీదర్శన్ నిర్వహించారు. ఎస్ఎస్ బ్రదర్స్ ఫర్నిచర్ దుకాణం వెనకాల డ్రైనేజీ సమస్య ఉన్న దని, నూతన పైప్‌లైన్‌ని వేయాలని స్థాని కులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆమె వారం రోజుల్లో నూతన డ్రైనేజీ పైప్‌లైన్ వేయించి సమ స్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్ర మంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్, వెంకటలక్ష్మారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మాధవ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, దామోదర్‌రెడ్డి తదిత రులు ఉన్నారు.

పాఠశాలల తనిఖీ

పుల్కల్, అక్టోబర్ 22: మండలంలోని పెద్దారెడ్డిపేట, రాయిపహాడ్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీహెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఏ వన్ పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంగా మంగ శవారం ఎంఈవో శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆఫీస్ కార్యాల యంలో ఉన్న రికార్డులను, రిజిస్టర్లను పరి శీలించారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని ఉపాధ్యా యులకు సూచించారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి

జహీరాబాద్, అక్టోబర్ 22: సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడిని సాధించవచ్చని జహీరాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం యాజ మాన్యం శాస్త్రవేత్త రమేశ్ అన్నారు. మంగ శవారం పస్తాపూర్ డీడీఎస్-కేవీకే ఆధ్వ ర్యంలో జహీరాబాద్ మండలంలోని ఒంటె ల్గడ, జీడిగడ్డ గిరిజన తండాలకు చెందిన రైతులకు లింగాకర్షక బుట్టలు, వేప నూనె కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడపురుగులను నివారించేందుకు ఎకరానికి 10 లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగుల ఉధృతిని నివారించుకోవచ్చాన్నారు.

తారా కళాశాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 22: తారా ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. మంగళ వారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్, అధ్యాపకులతో సమావేశమ య్యారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాగు నీటి సమస్య ఉన్నదని ప్రిన్సిపాల్ చెప్పడంతో ఆర్వో సిస్టం ఏర్పాటు చేయించి విద్యార్థుల దాహార్తిని తీరుస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ ఇప్పటికే కళాశాలకు ప్రహరీ, విద్యార్థి నులకు మరుగుదొడ్లు వంటి మౌలిక వసతుల కల్పనకు అనుమతులు మంజూరు అయ్యా యని, అయితే పనులు మాత్రం జరగలేద న్నారు. ఆయా పనులు ఎందుకు అమలు కాలేదో తెలుసుకొని, సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో మరో 18 తరగతి గదుల నిర్మాణానికి విద్యాశాఖ నుంచి అనుమతులు లభించాయని, జిల్లా పంచాయతీ రాజ్ అధికారులకు ప్రతిపాద నలు పంపించినప్పటికీ స్పందన లేదని ప్రిన్సి పాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్య క్రమంలో నాయకులు విజయేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మురళీ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 22: ధాన్యం కొనుగోళ్లలో తాత్సారం చేస్తూ కాంగ్రెస్ మరో మోసానికి పాల్పడుతున్నదని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆరో పించరు. మంగళవారం నారాయణఖేడ్‌లోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. మంత్రి దామోదర పెద్దశంకరంపేట మండ లం కమలాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి వారం రోజులు గడు స్తున్నా ఇప్పటికీ ఒక్క గింజనూ కొనుగోలు చేయలేదని ఎద్దేవా చేశారు. వరి, పత్తి, పెసర, మినుము తదితర పంటలను కొనుగోలు చేయడంతోపాటు ఇచ్చిన మాట ప్రకారం వరికి బోనస్ ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎంఏ నజీబ్, పర శురామ్, నగేశ్, రవీందర్‌నాయక్, జగదీశ్వర్ చారి, సుదర్శన్‌రావు ఉన్నారు.

కల్వేర్‌లో..

కల్వేర్, అక్టోబర్ 22: కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణాపూర్ గ్రామ శివారులో రోడ్డుపై తడిసిపోయిన వరి ధాన్యాన్ని పరిశీ లించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, సిర్గాపూర్ మండల మాజీ ఎంపీపీ మైపాల్‌రెడ్డి, మాజీ జడ్పీ కోఆ ప్షన్ సభ్యుడు అలీ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, కుమ్మరి సాయిలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నిజాంపేట్, అక్టోబర్ 22: మండల పరిధి లోని బాచెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పట్లోల్ల వెంకట్‌రెడ్డి తల్లి శకుం తలమ్మ మృతి చెందగా వారి ఇంటికి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వెళ్లి కుటుంబ సభ్యు లను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, మాజీ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు అలీ, మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంగారెడ్డి, మాజీ సర్పంచ్ సంగన్న, శ్యామ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, నారాయణ, పరందాములు పాల్గొన్నారు.

ఖాజీపల్లి సమస్యలు పరిష్కరించాలని వినతి

న్యూలాండ్ పరిశ్రమ ప్రతినిధులకు జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్ క్రాంతి

జిన్నారం, అక్టోబర్ 22: ఖాజీపల్లి గ్రామ పంచాయతీలోని సమస్యలను పరిష్కరించా లని కలెక్టర్ వల్లూరు క్రాంతిని కోరినట్లు మాజీ సర్పంచ్ చిట్ల సత్యనారాయణ తెలి పారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి ఖాజీపల్లి, జీఎంఆర్ కాలనీ, జర్నలిస్టు కాలనీ సమస్యలను గ్రామస్తులతో కలిసి వివ రించామన్నారు. జీఎంఆర్ కాలనీలో పాఠ శాల, దవాఖాన, వాటర్ సంపు నిర్మించాలని కోరామన్నారు. పాఠశాల భవనం నిర్మించేం దుకు చిల్డ్రన్ వెల్ఫేర్ వారు ముందుకొచ్చి నట్లు కలెక్టర్ చెప్పారని పేర్కొన్నారు. జీఎం ఆర్ కాలనీలో సీఎస్ఆర్ ద్వారా వాటర్ ట్యాంకు నిర్మించిన నూల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులకు కలెక్టర్ జ్ఞాపిక అందజేశారు. చిరుమణి గోపాల్, రియాజ్ పాల్గొన్నారు.

పాఠశాలలకు కంప్యూటర్లు అందజేత

పత్రాలను అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు, పక్కన కమిషనర్ సంగారెడ్డి, టీనా అధ్యక్షుడు రమణ

రామచంద్రాపురం, అక్టోబర్ 22: ప్రభుత్వ పాఠశాలలకు మోబిస్ హ్యుందాయ్ కంపెనీ సీఎస్ఆర్‌లో భాగంగా 50 కంప్యూట ర్లను అందజేసింది. తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరిగారి రమణ విజ్ఞప్తి మేరకు మోబిస్ హ్యుందాయ్ కంపెనీ తెల్లాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు 30 కంప్యూటర్లు, ప్రాథమిక పాఠశాలకు 10, వెలిమెల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 10 కంప్యూటర్లు కంపెనీ ప్రతినిధులు అందజేశారు. తెల్లాపూర్ మున్సి పాలిటీలోని ఆయా ప్రభుత్వ స్కూల్స్‌కి కంప్యూటర్‌లు అందజేయడంతో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, టీనా అధ్యక్షుడు రమణ, ప్రధానోపాధ్యాయులు మోబిస్ కంపె నీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్తుందు మరిన్ని పాఠశాలలకు కంప్యూ టర్లు అందించేలా తమవంతు కృషి చేస్తామని టీనా అధ్యక్షుడు రమణ అన్నారు. కార్యక్ర మంలో కంపెనీ ప్రతినిధులు వేణుమాధవ్, వంశి, టీనా ప్రధానకార్యదర్శి సుధాకర్, ఎగ్జి క్యూటివ్ కమిటీ సభ్యులు రవి, రమణ, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆత్మీయ సదస్సు

ఆత్మీయ సదస్సులో తెలంగాణ ఉద్యమకారులు

పటాన్‌చెరు, అక్టోబర్ 22: కేసీ ఆర్ ఇచ్చిన పిలుపుమేరకు పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సదస్సు నిర్వహించారు. మండలంలోని ముత్తంగి గ్రామ నాయకులు మీర్ మొహి యుద్దీన్ ఫాంహౌస్‌లో మంగళవారం ఒక చోట చేరి నాటి ఉద్యమ ఘట్టాలను నెమరు వేసుకున్నారు. 2001లో కేసీఆర్ ఏర్పాటు చేసిన టీఆర్ఎస్‌లో చేరి గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేయడంలో ఎంతో కృషి చేశా మన్నారు. దేశంలో జరిగిన గొప్ప పోరా టాల్లో తెలంగాణ ఉద్యమం ఒకటని పేర్కొ న్నారు. కార్యక్రమంలో కిట్టు మదిరాజ్, బస వేశ్వర్, యాదగిరి, వీరాచారి, రాజు, కో మటిరాజు, అక్రంపాషా, గోపాల్‌రెడ్డి, కుంచా ల రమేశ్, భవానిశంకర్ పాల్గొన్నారు.

పంచాయతీలను తనిఖీ చేసిన డీఎల్పీవో

జహీరాబాద్, అక్టోబర్ 22: మొగుడంపల్లి మండలంలోని ధనసిరి, మార్డి గ్రామ పంచా యతీలను జహీరాబాద్ డివిజన్ పంచాయతీ అధికారి అమృత తనిఖీ చేశారు. మంగళవారం ఆయా గ్రామాల పంచాయతీలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. పంచాయతీ లకు మంజూరయ్యే నిధులు, వాటితో చేపట్టే అభివృద్ధి పనులు, ఇంటి, కుళాయి పన్నుల వసూలు తదితర వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం గ్రామాల్లో డ్రైనేజీలు, తాగునీటి పథ కాలు, నర్సరీ, డంపింగ్‌యార్డును పరిశీలిం చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యద ర్శులు నాగభూషణం, తదితరులు ఉన్నారు.

అయోడిన్ లోపంపై అవగాహన

గుమ్మడిదల, అక్టోబర్ 22: అయో డిన్ లోపంతో రుగ్మతలు ఎదుర్కొం టున్న వారికి సరైన వైద్యం అందిస్తే నయమవుతుందని డాక్టర్ మధుకర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గుమ్మడిదలను నిర్వహించిన అయోడిన్ లోపం వల్ల వచ్చే రుగ్మ తలపై అవగాహన కల్పించారు. దీనికి ఎంపీడీవో ఉమాదేవి హాజరై పౌష్టికాహా రంపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ఎంపీ హెచ్ ఈవో శ్రీనివాస రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిల్కేపల్లిలో విద్యుత్ షాక్‌తో లైన్‌మెన్ మృతి

నవీన్(ఫైల్)

ఝరాసంగం, అక్టోబర్ 22: విద్యుత్ షాక్‌తో లైన్ మెన్ మృతి చెందిన ఘటన మండలం లోని చిల్కేపల్లి గ్రామంలో మంగళ వారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామ సమీపంలోని ట్రాన్స్‌ఫా ర్మర్‌కు లైన్‌మెన్ నవీన్(36) మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడే ఉన్న సిబ్బంది వెంటనే జహీరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలిం చారు. వైద్యులు పరిశీలించి మృతి చెంది నట్టు నిర్ధారించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సంగమేశ్వర్

అందోల్, అక్టోబర్ 22: జోగిపేట జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసి యేషన్ నూతన కార్యవర్గాన్ని మంగ శవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మర్వె ల్లికి చెందిన సీనియర్ న్యాయవాది పట్లోల సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా హరినా రాయణవర్మ, కోశాధికారిగా శివప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా ఇంద్రసేనారెడ్డి, మల్లేశం, ఉపాధ్యక్షుడిగా ఈశ్వరయ్య, లైబ్రే రియన్‌గా లింగమయ్య, స్పోర్ట్స్ కార్యద ర్శిగా నర్సింహాలును ఎన్నుకున్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

సంగారెడ్డి, అక్టోబర్ 22: విద్యార్థులు వ్యవసాయరంగాన్ని ఎంచుకోవడం హర్షణీ యమని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం అన్నారు. మండల పరిధిలోని ఫసల్‌వాది గ్రామంలో వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిం చారు. అంతకుముందు ప్రొఫెసర్లు, విద్యా ర్థులు డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యమ్, గ్రామ రైతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాణిక్యమ్ మాట్లాడుతూ సాగులో మెళకువలు పాటిస్తే అధిక దిగుబ డులు సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయని రైతుల్లో ఆత్మస్థైర్యం పెంచడం సంతోషకరమన్నారు.

హిందూ సంఘాల ర్యాలీ

ర్యాలీలో హిందూ సంఘాల నాయకులు

సిర్గాపూర్, అక్టోబర్ 22: హిందూ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రమైన సిర్గాపూ ర్‌లో బంద్ ప్రశాంతంగా జరిగింది. హిందూ దేవాలయంలో విగ్రహాల విధ్వం సంపై నిరసన వ్యక్తం చేస్తూ మండలంలోని హిందూ సంఘాలు, సిర్గాపూర్ యూత్ సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. హిందూ ఆలయాల జోలికి వస్తే సహించేంది లేదని హెచ్చరిం చారు. దుకాణాలు స్వచ్ఛందంగా మూసివే యడంతో బంద్ విజయవంతమైందని హిందూ సంఘాల సభ్యులు తెలిపారు.

పాత నేరస్తులకు కౌన్సెలింగ్

సిర్గాపూర్, అక్టోబర్ 22: సిర్గాపూర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం పాత నేరస్తు లకు కంగ్టి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి కౌన్సెలింగ్ ఇచ్చా రు. ఇప్పటికైనా చెడు మార్గాలను వీడి, కష్ట పడి పని చేసుకోవాలని సూచించారు. మళ్లీ గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడితే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చ రించారు. దీపావళి పేరుతో పేకాట ఆడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ధాన్యం విక్రయాల్లో జాగ్రతలు పాటించాలి

గుమ్మడిదల, అక్టోబర్ 22: వరి ధాన్యం అమ్మకంలో రైతులు తగు జాగ్రతలు పాటించాలని మండల వ్యవసాయాధికారి తెలిపారు. మంగళవారం మండలంలోని కానుకుంటలోని రైతు వేదికలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ధాన్యాన్ని విక్రయించే రైతులు ప్రభుత్వం సూచించిన నాణ్యతాప్ర మాణాలు పాటించాలని సూచించారు. మండలంలో 6,900 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారని, ఇందులో 80 శాతం సన్నరకాలు ఉన్నాయన్నారు. సమావే శంలో హెచ్‌వో అనూష, ఏఈవో ప్రణవి, ఐకేపీ ఏపీఎం శివకుమార్, కానుకుంట, రాంరెడ్డిబావి, వీరారెడ్డిపల్లి పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కోహీర్, అక్టోబర్ 22: మండలంలోని బిలాల్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మిం చిన పోచమ్మ ఆలయంలో మంగళవారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆలయ ఆవరణలో హోమం చేశారు. హను మాన్ ఆలయం నుంచి పోచమ్మ దేవా లయం వరకు దేవతామూర్తుల విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. బుధవారం బోనాలు సమర్పిస్తామని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు

మొగుడంపల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడిగా నియమితులైన సంజీవ్‌రెడ్డికి నియామకపత్రాన్ని అందజేస్తున్న జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, అక్టోబర్ 22: బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో బీఆర్ఎస్ మొగుడంపల్లి మండల అధ్యక్షుడిగా సంజీవ్‌రెడ్డిని నియమిస్తూ నియా మకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి పూలమాలతో సత్క రించి శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అవలంభి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్ని కల్లో బీఆర్ఎస్ మద్దతుదారులను అధిక సంఖ్యలో గెలిపించేందుకు కృషి చేయాల న్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే మాణిక్‌రావుతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలకు సంజీవ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆయా మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ చెన్నూరి రూపేశ్

పోలీసు శిక్షణ కేంద్రంలో ట్రైనీ కానిస్టేబుళ్లతో మాట్లాడుతున్న ఎస్పీ రూపేశ్

సంగారెడ్డి, అక్టోబర్ 22: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ చెన్నూ రి రూపేశ్ శిక్షణ కానిస్టేబుళ్లకు సూచించారు. మంగళవారం కంది మండలంలోని చిద్రుప్ప పోలీసు శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసులకు ఫిజి కల్ ఫిట్‌నెస్ చాలా కీలకమని, తొమ్మిది నెలల శిక్షణ జీవితకాలం ఫిట్‌గా ఉండేందుకు తోడ్ప డుతుందన్నారు. శిక్షణ కాలం పూర్తవుతున్న సందర్భంగా ఫైనల్ ఇండోర్, అవుట్ డోర్ పరీ క్షలకు సన్నద్ధం కావాలన్నారు. చెడు వ్యసనా లకు బానిసలు కావొద్దని, ఫైనాన్షియల్ మేనే జ్మెంట్ విషయమై ఏది అవసరం, ఏది అనవ సరం అని గుర్తించి ముందడుగు వేయాల న్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ, డీటీసీ ప్రిన్సిపల్ సంజీవరావు, వైస్ ప్రిన్సిపల్ డీఎస్పీ రమేశ్, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిన్నారం పోలీస్‌స్టేషన్ తనిఖీ

జిన్నారం/గుమ్మడిదల, అక్టోబర్ 22: జిన్నారం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ చెన్నూరి రూపేశ్ తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరా లను, ఫిర్యాదుదారులకు ఉండవలసిన కనీస వసతులు, సిబ్బంది బ్యారెక్‌ను పరిశీలిం చారు. పోలీస్‌స్టేషన్ రికార్డులను పరిశీలిం చారు. రోజువారిగా పిటిషన్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిన్నారం సర్కిల్ పరిధిలోని గుమ్మడిదల గ్రామంలో నిర్మిస్తున్న నూతన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణ పనులు పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావు, హెటిరో హెచ్ఆర్ మేనేజర్ కృష్ణారెడ్డి, అదనపు హెచ్ఆర్ మేనేజర్ రామ్మో హన్‌రెడ్డి, జిన్నారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్, ఎస్ఐలు నాగలక్ష్మి, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలి

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు, వ్యాపారులు

జహీరాబాద్, అక్టోబర్ 22: జహీరాబాద్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ కమర్షియల్ కాంప్లెక్స్ దుకాణాలను వినియోగంలోకి తేవాలని కోరుతూ మంగళ వారం బీఆర్ఎస్ నాయకులు అదనపు కలె క్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయ కుడు, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో రూ.11 కోట్లతో 67 దుకాణాలతో కమ ర్షియల్ కాంప్లెక్స్ నిర్మించినట్లు తెలిపారు. 2023 ఫిబ్రవరిలో వేలంపాటలో దుకాణాలు దక్కిం చుకున్న వ్యాపారులకు ఇప్పటికీ వాటిని అప్ప గించడంలో సంబంధిత అధికారులు నిర్ల క్ష్యం చేస్తున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని వ్యాపా రులకు దుకాణాలు అప్పగించాలని వినతిప త్రంలో పేర్కొన్నారు. రెండు, మూడు రోజు ల్లో సమస్యను పరిష్కరిస్తామని అదనపు కలె క్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు శివప్ప, సందీప్, నరేశ్‌రెడ్డి, వ్యాపారులు గొల్ల సుభాశ్, మహి పాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఖోఖోలో విద్యార్థినుల ప్రతిభ

కల్వేర్, అక్టోబర్ 22: ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని మండలంలోని కృష్ణా పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు సుధాకర్ తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సంయుక్త, పూజ, 9వ తరగతి చదువుతున్న వసంత, హర్షిత, మెదక్ జిల్లాలోని నర్సాపూర్ టీటీడబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో ఈ నెల 20న జరి గిన అండర్ 18 విభాగం ఖోఖో పోటీల్లో పాల్గొని రాష్ట్ర స